అమ్మాయి కిటికీ పక్కన కూచుంది... కిటికిలోంచేంకనబడుతుంది....

గంటకి డెబ్బై మైళ్ళ వేగంతోటి.... ఈ లోకం పరిగెడుతుందండి.... ॥ 2 ॥

అక్కడ చూడు తాడి చెట్టుంది... / ఆకులు ఊపి టాటా చెబుతుంది...

జాబిలి ఎందుకు వెంటే వస్తుంది.. ? / నీ పైన.. మనసై ఉంటుంది...

పైకి కిందికి ఊగే నేల ఏమంది ? / నువ్వు ఊ అంటేనే ఉయ్యాల అవుతానంది...

మీదకి వచ్చే గాలి ఏమనుకుంటుంది..? / నీ ఊసులు మొయ్యాలంటుంది...

ఒహోహో హోహో హో...

అమ్మాయి గుమ్మం దగ్గర నించుంది.. గుమ్మంలోంచి ఏమి కనబడుతుంది ?

గంటకి ఎనబై మైళ్ళ వేగంతోటి.... ఏవేవో ఆలోచిస్తుంది...

ఊహించని మజిలి వచ్చింది.. నాలో ఊహల్ని మలుపులు తిప్పింది...

ఇప్పటివరకు ఎరగని సంతోషాన్ని.... ఇట్టే నా ముందర ఉంచింది...

చల్లని చీకటి చుట్టూ కమ్ముకు వస్తుంది... వెచ్చటి చలిమంటకు ఆ చీకటి కరిగింది...

నిద్దురలోనె కవ్వించే కలకన్నా... నిజమెంతో అందంగా ఉందీ...

ఒహోహో హోహో హో...

అమ్మాయి కిటికీ పక్కన పడుకుంది... కిటికిలోంచేంకనబడుతుంది....

గంటకి తొంబై మైళ్ళ వేగంతోటి.... కునుకొచ్చి వాలిపోయింది......